క్లుప్తంగా

ప్రభుత్వ విప్‌కు సన్మానం



విప్ శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న లింగారెడ్డి

మెట్‌పల్లి: ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను గురువారం మేడిపల్లిలో కోరుట్ల నియోజకవర్గానికి చెందిన మాజీ సర్పంచ్ కొమిరెడ్డి లింగారెడ్డి, పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యేకు సత్కారం



ఎమ్మెల్యేను ఆశీర్వదిస్తున్న వేద పండితుడు

జగిత్యాల: రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచిన సంజయ్‌కుమార్ గురువారం జగిత్యాలకు చెందిన ప్రముఖ వేద పండితుడు నంబి వేణుగోపాలచార్య కౌశిక ఇంటికి వెళ్లారు. ఆయన ఎమ్మెల్యేను ఆశీర్వదించి, సన్మానించారు. నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.

కోరుట్లకు చేరిన రాములోరి అక్షింతలు



అక్షింతలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు

కోరుట్ల: అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీరాముని అక్షింతలు గురువారం కోరుట్ల పట్టణానికి చేరాయి. స్థానిక కాలేజ్ గ్రౌండ్ హనుమాన్ దేవాలయం నుంచి శోభాయాత్ర నిర్వహించారు. పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

రేగుంటలో క్రికెట్ టోర్నమెంట్



మౌనం పాటిస్తున్న క్రీడాకారులు

మల్లాపూర్: మండలంలోని రేగుంటలో గురువారం విలేజ్ టు విలేజ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. టోర్నీ నిర్వాహకులు మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన తోట శ్రీనివాస్, భూమానందం, నిమ్మల రాజు, జలంధర్‌ల సహకారంతో ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొత్తం 60 జట్లు పాల్గొంటున్నాయని, విజేతకు రూ.20 వేలు, రన్నరప్‌కి రూ.10 వేల నగదు బహుమతులను అందజేయనున్నట్లు పేర్కొన్నారు. గొర్రెపల్లి సర్పంచ్ కొంపెల్లి సరోజన కుమారుడు విష్ణు ఇటీవల ఎంపీఎల్‌లో ఆడుతూ మృతిచెందగా రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళి అర్పించారు.

సర్పంచ్ భర్తను స్టేజిపై కూర్చోబెడతారా?



ఎంపీడీవోను నిలదీస్తున్న రమేశ్

ఇబ్రహీంపట్నం: స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గురువారం ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. అక్కడికి వచ్చిన టీజేఎస్ నాయకుడు కంతి రమేశ్ సర్పంచ్ భర్త సత్యనారాయణను ఏ హోదాలో స్టేజీపై కూర్చోబెట్టారని ఎంపీడీవో ప్రభను నిలదీశారు. మీరు కూడా కూర్చోండి.. మీకూ మాట్లాడే అవకాశం ఇస్తామని ఎంపీడీవో సర్దిచెప్పడంతో గొడవ సద్దుమణిగింది.

జోరుగా వరి నాట్లు



పొలంలో గడ్డిమందు చల్లుతున్న రైతు

మల్యాల: మండలంలో వరి నాట్లు జోరందుకున్నాయి. మొత్తం 12 వేల ఎకరాల్లో సాగు అంచనా వేయగా ఇప్పటికే 30 శాతం వరకు రైతులు నాట్లు వేశారు. వరిలో కలుపు యాజమాన్యంపై దృష్టిసారిస్తే పెట్టుబడి వ్యయం తగ్గుతుందని ఏవో చంద్రదీపక్ తెలిపారు. నాటు వేసిన మూడు రోజులకు ఎకరం పొలానికి ప్రిటిలాక్లోర్ 400 ఎం.ఎల్.కు ఇసుక కలిపి చల్లుకోవాలన్నారు. 15 రోజులకు గడ్డిమందు చల్లుకునే రైతులు సహెలెబ్యుటైల్ ఇథైల్ 400 ఎం.ఎల్. చల్లాలని సూచించారు.



రేగుంటలో దరఖాస్తు తీసుకుంటున్న జువ్వాడి నర్సింగరావు



కథలాపూర్‌లో అర్జీలు ఇస్తున్న ప్రజలు



బీర్‌పూర్‌లో పర్యవేక్షిస్తున్న ఆర్డీవో నర్సింహమూర్తి



ఇబ్రహీంపట్నంలో జెడ్పీ సీఈవో రఘువరణ్..

ప్రజా పాలనకు అర్జీల వెల్లువ

ధర్మపురి: సమస్యలు తెలుసుకొని, పరిష్కరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రజల వద్దకే ప్రభుత్వాన్ని తీసుకెళ్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. గురువారం ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. అనంతరం సంబంధిత దరఖాస్తు ఫాంలున్న సీల్డ్ కవర్‌ను విప్పి, అర్జీదారులకు అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సత్తమ్మ, వైస్ చైర్మన్ రామన్న, ప్రజాపాలన నియోజకవర్గ ఇన్‌చార్జి లక్ష్మీనారాయణ, మండల ప్రత్యేకాధికారి రోహిత్, కమిషనర్ రమేశ్, కౌన్సిలర్లు ఉన్నారు.

గ్యారంటీల అమలుకే ప్రజాపాలన

మల్లాపూర్: ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఆ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. మల్లాపూర్ మండలంలోని రేగుంటలో మహిళలకు అభయహస్తం దరఖాస్తు ఫాంలను అందించారు. ఆయన వెంట పీసీసీ నాయకుడు, ధర్మపురి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణారావు, నాయకులున్నారు. రేగుంట, వాల్గొండ తండా, ఒబులాపూర్ తండా గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని మండల ప్రత్యేకాధికారి, డీఆర్డీవో నరేశ్, ఎంపీపీ కాటిపెల్లి సరోజన, ఎంపీడీవో రాజశ్రీనివాస్, ఎంపీవో జగదీశ్‌లు ప్రారంభించారు. జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, ఏవో లావణ్య, ఎంపీటీసీ సభ్యుడు, సర్పంచ్‌లు తదితరులున్నారు.

వెల్గటూర్: మండల కేంద్రంలో గురువారం అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీలతోపాటు రేషన్‌కార్డులు, ఇతర ప్రజా సమస్యలపైనా దరఖాస్తులు సమర్పించవచ్చని పేర్కొన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా తాను నిత్యం ధర్మపురి నియోజకవర్గంలోని ఏదో ఒక మండలంలో అందుబాటులో ఉంటానని, ఎవరికి ఏ సమస్య ఉన్నా స్వయంగా వచ్చి కలవొచ్చని తెలిపారు.

మేడిపల్లి: పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం మేడిపల్లి మండల కేంద్రంతోపాటు పోరుమల్ల గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తప్పకుండా నెరవేరుస్తామని పేర్కొన్నారు.

కోరుట్ల రూరల్: ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమం చేపట్టిందని కోరుట్ల కాంగ్రెస్ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. జోగిన్‌పెల్లి, సర్వరాజ్‌పూర్ గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణను పర్యవేక్షించారు. ఆర్డీవో రాజేశ్వర్, జెడ్పీటీసీ సభ్యురాలు దారిశెట్టి లావణ్య, వైస్ ఎంపీపీ చీటి స్వరూపారాణి, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ కిషన్, ఎంపీవో నీరజ పాల్గొన్నారు.

కోరుట్ల: పట్టణంలోని 1, 2, 3, 4వ వార్డుల్లో దరఖాస్తుల స్వీకరణను మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య పరిశీలించారు. వైస్ చైర్మన్ పవన్, మున్సిపల్ కమి షనర్ రాజేశ్వర్, ఆర్డీవో రాజేశ్వర్, పట్టణ ప్రత్యేక అధికారి విజయ్‌కుమార్ రాథోడ్ ఉన్నారు.

మెట్‌పల్లిరూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ గురువారం ప్రారంభమైంది. మెట్‌పల్లి మండలంలోని చౌలమద్ది, రామారావుపల్లె, పాటిమీది తండా గ్రామాల్లో కౌంటర్లు ఏర్పాటు చేయగా గ్రామస్తులు పలు పథకాలకు అర్జీ పెట్టుకున్నారు. తహసీల్దార్ శేఖర్, ఎంపీడీవో భీమేశ్‌రెడ్డి, ఎంపీవో మహేశ్వర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. మెట్‌పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వేంపేటలో కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. అనంతరం రామారావుపల్లెలో నాయకులతో కలిసి అర్జీలు తీసుకున్నారు.

కథలాపూర్: మండలంలోని తాండ్య్రాల, సిరికొండ, కథలాపూర్ గ్రామాల్లో అర్జీలు తీసుకున్నట్లు ఎంపీడీవో జనార్దన్, తహసీల్దార్ ముంతాజిబొద్దీన్ తెలిపారు. ఆయా గ్రామాల్లో మెట్‌పల్లి ఆర్డీవో మధు పర్యటించారు.

మెట్‌పల్లి: పట్టణంలోని 26 వార్డుల్లో మొత్తం 8 వేల మందికి దరఖాస్తు ఫాంలు ఇచ్చామని కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్ తెలిపారు. స్థానిక కౌన్సిలర్లతో కలిసి, అర్జీలు స్వీకరించారు.

సారంగాపూర్: పోతారం, నాయికపుగూడెం, భీంరెడ్డిగూడెం, బీర్‌పూర్, కందెనకుంటలో ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకున్నామని ఆర్డీవో నర్సింహమూర్తి తెలిపారు. సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల ప్రత్యేకాధికారులు డీఈ మిలింద్, అడిషనల్ పీడీ సుధీర్, ఎంపీడీవో రాజేందర్, తహసీల్దార్ రమేశ్, బీర్‌పూర్ ఎంపీపీ రమేశ్, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మ తదితరులున్నారు.

పెగడపల్లి: మండలంలోని నర్సింహునిపేట, అయితిపల్లి, రామభద్రునిపల్లి గ్రామాల్లో తొలిరోజు భారీగా దరఖాస్తులు వచ్చినట్లు మండల ప్రత్యేకాధికారి వేణుగోపాల్‌రావు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.ఏ.ఫరూక్, ఎంపీడీవో పుల్లయ్య, ఎంపీవో మహేందర్, ఎస్సై సతీశ్, వైస్ ఎంపీపీ గంగాధర్, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి: మున్సిపల్ కేంద్రంలో మొత్తం 15 వార్డుల్లో 36 కౌంటర్లను ఏర్పాటు చేయగా ప్రజలు దరఖాస్తు చేసుకున్నారు. మండలంలోని బుద్దేశ్‌పల్లె, గాదెపెల్లి, దుబ్బల గూడెం, బోదర నక్కల చెరువు గూడెంలలో ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

మల్యాల: మండల కేంద్రంలో, గొర్రెగుండెంలో, గుడిపేటలో ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకున్నామని ఎంపీడీవో వెంకటేశం తెలిపారు.

జగిత్యాలరూరల్: చెర్లపల్లిలో రూరల్ తహసీల్దార్ రామ్మోహన్, మోరపల్లిలో ఎంపీడీవో రాజేశ్వరి, కండ్లపల్లిలో ఎంపీవో రవిబాబు, హైదర్‌పల్లిలో ఎంఈవో గాయత్రి దరఖాస్తులు స్వీకరించారు. అర్బన్ మండలంలోని మోతె గ్రామంలో ప్రత్యేకాధికారి రాజ్‌కుమార్ దరఖాస్తులు స్వీకరించారు. జెడ్పీటీసీ సభ్యుడు మహేశ్, ఎంపీడీవో శైలజారాణి తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం, తిమ్మాపూర్ తండా, ఎర్రాపూర్‌లలో ఎంపీడీవో ప్రభ, ప్రత్యేకాధికారులు కృపాకర్, ప్రసాద్ దరఖాస్తులు తీసుకున్నారు. జెడ్పీ సీఈవో రఘువరణ్ పర్యవేక్షించారు.

రాయికల్: పట్టణంలోని 1, 5, 9వ వార్డుల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆర్డీవో నరసింహమూర్తి పరిశీలించారు. మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, వైస్ చైర్‌పర్సన్ రమాదేవి, కమిషనర్ సంతోష్‌కుమార్, తహసీల్దార్ ఖయ్యూం తదితరులున్నారు. రాయికల్ మండలంలోని ఒడ్డెలింగాపూర్, వస్తాపూర్ గ్రామాల్లో అర్జీల స్వీకరణను జెడ్పీటీసీ సభ్యురాలు జాదవ్ అశ్విని పరిశీలించారు.

గొల్లపల్లి: మండలంలోని గంగాదేవిపల్లి, గోవిందుపల్లి, ఇబ్రహీంనగర్, నందిపల్లి గ్రామాల్లో అధికారులు దరఖాస్తులు తీసుకున్నారు. ఆయా గ్రామాల ప్రజాపాలన కార్యక్రమ అధికారులు నవీన్‌కుమార్, అరీఫొద్దీన్, సురేశ్ రెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బుగ్గారం: మండలంలోని బుగ్గారం, గోపులాపూర్ గ్రామాల్లో ప్రజలు అర్జీ పెట్టుకున్నారు. ఫాంలు అధికారుల వద్ద ఉంటాయని తెలియనివారు జిరాక్స్ సెంటర్ల నుంచి కొనుగోలు చేశారు.

నేడు బీర్‌సాని, చందయ్యపల్లెలో..

బుగ్గారం మండలంలోని బీర్‌సాని, చందయ్యపల్లెల్లో శుక్రవారం అభయహస్తం దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఎంపీడీవో తిరుపతి తెలిపారు. దరఖాస్తు ఫాంలను తామే ఇస్తామని పేర్కొన్నారు.



మల్యాలలో..



బుగ్గారంలో దరఖాస్తు చేసుకుంటున్న ప్రజలు



చౌలమద్దిలో అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు



రాయికల్‌లో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ హన్మాండ్లు



బుద్దేశ్‌పల్లెలో ఎంపీపీ చిట్టిబాబు, జెడ్పీటీసీ సభ్యురాలు అరుణ

ప్రజలను ఇబ్బంది పెడితే ఊరుకోబోం

• కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల/కోరుట్ల రూరల్: అధికారులు ప్రజలను ఇబ్బంది పెడితే ఊరుకోబోమని కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని గురువారం కోరుట్ల పట్టణంలో పరిశీలించారు.

కాంగ్రెస్ జెండాల ఆవిష్కరణ

కోరుట్ల పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద, జోగిన్‌పెల్లి గ్రామంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు జెండాలను ఆవిష్కరించారు. పార్టీ పట్టణ, మండల శాఖల అధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్, కొంతం రాజం, ఉపాధ్యక్షుడు నయీం, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లోకి ఆహ్వానించిన నర్సింగరావు

కాంగ్రెస్‌లో చేరిక

కోరుట్ల రూరల్ మండలంలోని కల్లూర్ ఎంపీటీసీ సభ్యురాలు చిట్నేని లత-రమేశ్ దంపతులు, పలువురు నాయకులు గురువారం బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. వారికి కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు కండువాలు కప్పి, ఆహ్వానించారు. కల్లూర్ మాజీ సర్పంచ్ సలీం, మాజీ ఉప సర్పంచ్ జంగా స్వామి, మాదాపూర్ ఎంపీటీసీ మాజీ సభ్యుడు పడాల లచ్చన్న తదితరులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు, పార్టీ మండల అధ్యక్షుడు కొంతం రాజం, మాదాపూర్ ఎంపీటీసీ సభ్యుడు కృష్ణారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు



రాయికల్‌లో జెండా ఎగురవేస్తున్న నాయకులు



పెగడపల్లిలో..

సారంగాపూర్: సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు కొండ్ర రామచంద్రారెడ్డి, న్యారబోయిన గంగాధర్, మానాల వెంకటరమణ, వురుమల్ల లక్ష్మారెడ్డి, కొక్కు గంగారాం తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్: మండలకేంద్రంలో కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిపారు. జెండా ఆవిష్కరించి, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు కాయితి నాగరాజు, పీసీసీ కార్యవర్గ సభ్యుడు తొట్ల అంజయ్య, ఎన్ఆర్ఐ భైర దేవ్‌యాదవ్, నాయకులున్నారు.

మెట్‌పల్లి: పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆ పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు జెండా ఎగురవేశారు. నాయకులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, పూదరి నర్సాగౌడ్, యామ రాజయ్య, ఏనుగు బుచ్చిరెడ్డి, షేక్ మహమ్మద్, పుల్లా రాజాగౌడ్ తదితరులున్నారు.

మల్యాల: మండలంలో కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మల్యాలలోని సోనియాగాంధీ గుడి వద్ద కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచారు.

రాయికల్: కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను గురువారం రాయికల్ పట్టణంలోని గాంధీచౌక్ వద్ద పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరించి, పండ్లు పంపిణీ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి హయాంలో ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామన్నారు. పట్టణ అధ్యక్షుడు మ్యాకల రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజిరెడ్డి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కొయ్యడి మహిపాల్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పెగడపల్లి: మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయం వద్ద నాయకులు గురువారం జెండా ఎగురవేశారు. బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని గుర్తించిన ప్రజలు అధికారం కట్టబెట్టారని పేర్కొన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు రాములుగౌడ్, సర్పంచ్ రవినాయక్, ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

పల్లె దవాఖానాలో వైద్యసేవల పరిశీలన

సారంగాపూర్: వైద్య సేవలపై ప్రజల్లో విశ్వాసం కల్పించాలని నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ సిస్టం (ఎన్‌క్యూఏఎస్) కేంద్ర బృందం సభ్యులు శివరాం శర్మ, మన్‌సింగ్ జాట్‌లు అన్నారు. గురువారం సారంగాపూర్ మండలంలోని రేచపల్లిలో ఆయుష్మాన్ భారత్ కింద ఏర్పాటు చేసిన పల్లె దవాఖానాలో అందుతున్న వైద్యసేవలను పరిశీలించారు. వ్యాధినిరోధక టీకాలు, గర్భిణులకు చేసే పరీక్షలు, మందుల వివరాలు తెలుసుకున్నారు. కేంద్ర బృందం ఇచ్చే నివేదిక ఆధారంగా పల్లె దవాఖానా అప్‌గ్రేడ్ ఆధారపడి ఉంటుందని స్థానిక అధికారులు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాస్, జిల్లా మాతాశిశు సంరక్షణాధికారి డాక్టర్ జయపాల్‌రెడ్డి, ఎన్‌సీడీ అధికారి సమియొద్దీన్, మండల వైద్యాధికారి రాణీ మైత్రిరెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



కేంద్ర బృందానికి స్వాగతం పలుకుతున్న వైద్యులు

దరఖాస్తు ఫాంల కొరత

కథలాపూర్: మండలంలో గురువారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అధికారులు అభయహస్తం అర్జీలు స్వీకరించారు. సిరికొండ, కథలాపూర్, తాండ్య్రాల గ్రామాల్లో దరఖాస్తు ఫాంల కొరత ఏర్పడింది. వచ్చిన ఫాంలను పంపిణీ చేశామని, తమ వద్ద లేవని అధికారులు చెప్పడంతో ప్రజలు నిరాశ చెందారు. జిరాక్స్ సెంటర్లకు వెళ్లి, కొనుగోలు చేశామని పేర్కొన్నారు.

నూతన కార్యవర్గం



జగిత్యాలటౌన్: 2023–25 సంవత్సరానికి గానూ స్వర్ణకార సంఘం జగిత్యాల పట్టణ ఎన్నికలను గురువారం నిర్వహించారు. అధ్యక్షుడిగా గన్నవరం బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శిగా గుగ్గిళ్ల సత్యనారాయణ, కోశాధికారిగా సింహరాజు అరుణ్‌కుమార్ ఎన్నికైనట్లు ఎన్నికల కమిటీ సభ్యుడు టీవీ సూర్యం తెలిపారు.

అటవీ భూముల ఆక్రమణ ఫిర్యాదుపై విచారణ

మల్లాపూర్: మండల కేంద్రం శివారులో అటవీ భూములు ఆక్రమణకు గురయ్యాయన్న ఫిర్యాదు మేరకు నిర్మల్ ఫ్లయింగ్ స్క్వాడ్ ఫారెస్ట్ డివిజనల్ అధికారి(ఎఫ్‌డీవో) రవీందర్ నేతృత్వంలో అటవీ అధికారులు గురువారం విచారణ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. మల్లాపూర్‌కే చెందిన వేంపేట నర్సారెడ్డి అటవీ భూములను ఆక్రమించుకొని, సాగు చేస్తున్నాడని స్థానిక ప్రజల పేరిట ఫిర్యాదు వచ్చిందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో విచారణ చేసేందుకు వచ్చినట్లు పేర్కొన్నారు. కాగా, విషయం తెలుసుకున్న మల్లాపూర్ ప్యాక్స్ చైర్మన్ వేంపేట నర్సారెడ్డి అక్కడికి చేరుకొని వాగ్వాదానికి దిగారు. తన భూమిలో విచారణ చేసేటప్పుడు ఎందుకు సమాచారం ఇవ్వలేదని ప్రశ్నించారు. వ్యక్తిగత కక్షతో గిట్టనివారు ఫిర్యాదు చేస్తుంటే అటవీ అధికారులు పదేపదే తన సొంత భూమిలో విచారణ పేరిట వేధింపులకు గురిచేస్తున్నారని వాపోయారు. 1952 నుంచే సేత్వార్‌తో భూమిని కలిగి ఉన్నానని, 2020లో రాయికల్ ఫారెస్ట్ రేంజ్ అధికారి నేతృత్వంలో హద్దులు కూడా నిర్ణయించారని తెలిపారు. ఇప్పుడు మళ్లీ ఫిర్యాదు వచ్చిందని, విచారణ చేస్తూ గ్రామస్తులకు తనపై తప్పుడు సంకేతాలు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎఫ్‌డీవో స్పందిస్తూ.. తమకు వచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్నామని, పట్టాభూమి ఆధారాలుంటే కోర్టుకి వెళ్లి, జాయింట్ సర్వేతో సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ ఎఫ్ఆర్వో రమేశ్‌రావు, ఎఫ్ఎస్‌వోలు అర్షాద్‌రాజా, రషీద్, ఎఫ్‌బీవో కిరణ్, స్థానిక బీట్ అధికారి సత్తార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎఫ్‌డీవో రవీందర్

కోరుట్లలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

కోరుట్లటౌన్: పట్టణంలోని పద్మశాలీ భవనంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. రేకుర్తి కంటి వైద్యశాల చైర్మన్ కొండా వేణుమూర్తి, వైస్ చైర్మన్ చిదుర సురేష్ సహకారంతో 75 మందికి వైద్య పరీక్షలు చేశారు. 32 మందికి మోతె బిందు ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. వీరికి ఉచిత బస్సు ఏర్పాటు చేసి, రేకుర్తి ఐ హాస్పిటల్‌కు పంపినట్లు నిర్వాహకులు తెలిపారు. చిన్నపాటి ఇబ్బందులు ఉన్నవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. క్లబ్ పట్టణ అధ్యక్షుడు వనపర్తి చంద్రమోహన్, రమ్య, కుందారపు మహేందర్, ప్రేమలత, కొండబత్తిని కృష్ణప్రసాద్, రాధిక, ప్రతినిధులు, ఆస్పత్రి డాక్టర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

రుణాలు సకాలంలో చెల్లించాలి

సారంగాపూర్: బీర్‌పూర్ పీఏసీఎస్‌లో రుణాలు పొందిన రైతులు సకాలంలో చెల్లించాని కేడీసీసీబీ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ ముప్పాల రాంచందర్‌రావు, తుంగూర్ బ్రాంచి మేనేజర్ హరిప్రసాద్ అన్నారు. గురువారం సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రుణాలు పొందిన రైతులు వచ్చే మార్చి 31లోపు చెల్లించాలని సూచించారు. సహకార బ్యాంక్ క్యాలెండర్ ఆవి ష్కరించారు. సంఘం ఉపాధ్యక్షుడు ఊరడి కొంరెల్లి, సీఈవో అయ్యోరి తిరుపతి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో సత్తా



విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

కోరుట్లటౌన్: రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో లిటిల్ ఫ్లవర్ స్కూల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు సత్తా చాటారని కరస్పాండెంట్ సత్యనారాయణ, ప్రిన్సిపాల్ గంగాధర్ తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని విరూపాక్షి గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ స్టేట్ లెవెల్ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో కటాస్, కుమిటి విభాగాల్లో ఇందూరి హర్షిత్ 2 కాంస్య పతకాలు, కుందారపు బన్సీధర్ 1 రజతం, జె.షణ్ముఖ తేజ 1 రజత పతకం సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం వారిని అభినందించారు.